ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 19.08.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశం సాధిస్తున్న ఆర్థిక వృద్ధి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, 6 నుంచి 8 శాతం వృద్ధి రేటుతో పురోగమిస్తోందని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు.

2. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నాలుగవ భారత్-సింగపూర్ మంత్రివర్గ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొనేందుకు సింగపూర్ వెళ్లారు.

3. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు ఉత్తరాఖండ్‌లో పర్యటిస్తారు.

4. **BWF** బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ - మిక్స్ డ్ డబుల్స్ లో భారత్ కు చెందిన ధ్రువ్ కపిల - తనీషా క్రాస్టో జోడీ - ప్రీ-క్వార్టర్ ఫైనల్స్ లోకి ప్రవేశించింది.

-----------------------------

## UTTAR PRADESH - JAPAN SUMMIT

దేశ ఆర్థిక వృద్ధి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొంది, ఆరు నుండి ఎనిమిది శాతం వృద్ధి రేటుతో పురోగమిస్తోందని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. సామాజిక, డిజిటల్, భౌతిక మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు, సమగ్ర వృద్ధి, తయారీ రంగంపై బలమైన దృష్టి అనే నాలుగు ప్రధాన మూలస్తంభాల ఆధారంగా ఈ వృద్ధి నడుస్తోందని మంత్రి చెప్పారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన ఉత్తర ప్రదేశ్-జపాన్ పెట్టుబడుల సదస్సు 2026 న

ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన... భారత్ - ప్రతి సంవత్సరం సుమారు 130 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెడుతోందని, దేశ ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులు కీలకమైన భాగమని అన్నారు.

**Byte - Ashwini Vaishnaw**

దేశంలోని రైల్వే నెట్‌వర్క్ లో ఈనాడు 99.6 శాతం విద్యుద్దీకరణ పూర్తి అయిందని మంత్రి వెల్లడించారు. గత దశాబ్ద కాలంలో సుమారు 38 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లు అదనంగా నిర్మించామని, అలాగే 162 సెమీ-హై-స్పీడ్ రైళ్లను ప్రవేశపెట్టామని తెలిపారు. భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద రోడ్డు నెట్‌వర్క్ ను కలిగి ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ... భారత్, జపాన్ దేశాల భాగస్వామ్యం - ఉమ్మడి వృద్ధి, సాంకేతికతపై ఆధారపడి ఉందన్నారు. రాష్ట్రం ఇప్పుడు దేశంలోని మొదటి మూడు అగ్రగామి ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా అవతరించిందని, పేర్కొన్నారు. ప్రస్తుతం 96 లక్షలకు పైగా MSME యూనిట్లు, 35 వేలకు పైగా భారీ పరిశ్రమలు, 22 వేలకు పైగా స్టార్టప్‌లు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పడుతున్నాయని వెల్లడించారు.

**NSD**

**-----------------------------**

**SITHARAMAN-ISMR**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నాలుగవ భారత్-సింగపూర్ మంత్రివర్గ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొనేందుకు సింగపూర్ వెళ్లారు. ఈ ప్రతినిధి బృందంలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్, కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఉన్నారు. 2022లో స్థాపించిన ISMR భారత్, సింగపూర్ మధ్య ఒక కీలకమైన ఉన్నత స్థాయి ఆర్థిక వేదిక. ఇది అధునాతన తయారీ, కనెక్టివిటీ, డిజిటలైజేషన్, ఆరోగ్య సంరక్షణ, వైద్యం, నైపుణ్యాభివృద్ధి, సుస్థిరత అనే ఆరు ప్రధాన విభాగాల క్రింద పురోగతిని సమీక్షించడానికి, కొత్త సహకార రంగాలను

అన్వేషించడానికి ఉపయోగపడుతుంది. ఈ విభాగాల క్రింద సాధించిన పురోగతి ఆధారంగా ముందుకు సాగడానికి, భారత్-సింగపూర్ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి 4వ ISMR దోహదపడుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**-----------------------------**

## GOVT- PNG SCHEME

దేశంలో అర్హులైన లబ్దిదారులకు స్వచ్ఛమైన, సురక్షితమైన అందుబాటు ధరలో పైప్డ్ వంట గ్యాస్‌ను అందించే లక్ష్యంతో 'దేశీయ పీఎన్జీ కనెక్షన్ల ప్రోత్సాహక పథకానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ పథకం వచ్చే నెల 1వ తేదీ నుండి అమల్లోకి వస్తుంది. పైప్డ్ నేచురల్ గ్యాస్‌ను త్వరగా వినియోగించడం ప్రారంభించేలా పీఎన్జీ కనెక్షన్ల విస్తరణను వేగవంతం చేయడానికి ఈ పథకాన్ని రూపొందించినట్లు పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1.74 కోట్ల దేశీయ పీఎన్జీ కనెక్షన్లు ఉన్నాయి. ఎల్పీజీ సిలిండర్లు, సాంప్రదాయ వంట ఇంధనాలతో పోలిస్తే పీఎన్జీ - గృహాలకు సురక్షితమైన, స్వచ్ఛమైన సౌకర్యవంతమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ పథకం ఆరు నెలల కాలపరిమితితో రెండు విడతలుగా అమలు చేయబడుతుంది.

**NSD**

**-----------------------**

## FINANCE – RRBs

2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు రుణ వితరణలో బలమైన వృద్ధిని నమోదు చేశాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రాధాన్యతా రంగ రుణాల ప్రణాళిక కింద - ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పనితీరు ఈ ఏడాది సమర్థవంతంగా సాగిందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సుమారు 5 లక్షల 24 వేల కోట్ల రూపాయలుగా ఉన్న RRBల మొత్తం బకాయి రుణాలు, 2025-26 నాటికి 10.3 శాతం పెరిగి 5 లక్షల 78 వేల కోట్ల రూపాయలకు పైగా

చేరుకున్నాయి.

**NSD**

**------------------------------**

**UTTARAKHAND-VP**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు నుంచి  రెండు రోజుల పాటు ఉత్తరాఖండ్‌లో పర్యటిస్తారు. డెహ్రాడూన్‌లోని ఇందిరా గాంధీ నేషనల్ ఫారెస్ట్ అకాడమీలో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ 2025-27 బ్యాచ్ ట్రైనీ అధికారులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మసోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో రేపు జరగనున్న 2024 బ్యాచ్ ఐఏఎస్ అధికారుల ప్రొఫెషనల్ కోర్స్ రెండో విడత ముగింపు వేడుకలకు హాజరవుతారు.

**NSD**

**------------------------------**

**AMIT SHAH - TN VISIT**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు సాయంత్రం రెండు రోజుల పర్యటన నిమిత్తం చెన్నైకి చేరుకుంటారు. ఆయన రేపు చెన్నై సమీపంలోని కోవలంలో జరగనున్న దక్షిణ భారతదేశ ముఖ్యమంత్రుల సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సుకు తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులు హాజరవుతారు.

**NSD**

**------------------------------**

**KOLKATA FIRE**

పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో ఒక హోటల్‌లో ఈ తెల్లవారుజామున సంభవించిన అగ్నిప్రమాదంలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోగా, మరో ఆరుగురు గాయపడ్డారు. ఫైర్ బ్రిగేడ్ ప్రధాన కార్యాలయానికి అతి సమీపంలో ఉన్న ఈ ఐదు అంతస్తుల భవనంలో మంటలు చెలరేగాయని, మూడో అంతస్తు నుండి దట్టమైన పొగలు కమ్ముకున్నాయని పోలీసులు తెలిపారు.

**NSD**

------------------------------

**PM/VP- KOLKATA INCIDENT**

ఈ అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం జరగడంపై ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రాధాకృష్ణన్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.... ఈ దుర్ఘటనలో ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

**NSD**

------------------------------

**REV. BWF BADMINTON WC - DAY THREE**

**BWF** బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన మిక్స్ డ్ డబుల్స్ లో భారత్ కు చెందిన ధ్రువ్ కపిల - తనీషా క్రాస్టో జోడీ - ప్రీ-క్వార్టర్ ఫైనల్స్ లోకి ప్రవేశించింది. వీరు మకావుకు చెందిన లియాంగ్ - పెంగ్ చి జోడీపై 21-11, 21-11 తేడాతో ఘన విజయం సాధించారు. ఈ జోడి తదుపరి రౌండ్‌లో చైనాకు చెందిన చెన్ ఫాంగ్ - గువో జిన్వా జంటతో తలపడుతుంది.

**NSD**

------------------------------

**IMD-WEATHER**

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈశాన్య భారతదేశం, ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కేరళ, మాహే, పశ్చిమ బెంగాల్, సిక్కిం ప్రాంతాలలో కూడా ఒక మోస్తరు నుండి భారీ

వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆంధ్రప్రదేశ్, బీహార్, కర్ణాటక, రాజస్థాన్, జమ్మూ-కాశ్మీర్, మధ్యప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్-సిక్కింలలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉండే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

**NSD**

**-----------------------------**

**SHAILESH DP-I**

**19.08.2026**

**UTTAR PRADESH - JAPAN SUMMIT**

Information and Broadcasting Minister Ashwini Vaishnaw has said that India's economic growth is now recognised globally and the country is growing at a growth range of six to eight per cent. He said this growth story is driven by four key pillars - investment in social, digital and physical infrastructure, inclusive growth and a strong focus on manufacturing. Addressing the Uttar Pradesh-Japan Investment Summit 2026 in New Delhi today, Mr Vaishnaw said, investment is an important part of the country's growth journey, with India investing around 130 billion US dollars every year. The Minister said increased economic activity has enabled the country to maintain sustained growth, generate new employment opportunities and ensure that the benefits of growth reach every section of society.

(**Byte - Ashwini Vaishnaw)**

The Minister informed that today 99.6 per cent of the country's railway network has been electrified. He said around 38 thousand kilometres of railway lines have been added during the last decade, along with the introduction of 162 semi-high-speed trains. Mr Vaishnaw said India now has the world's second-largest road network. He added that around 65 thousand kilometres of highways have been added and the number of airports have been doubled during the last decade.

(**Byte - Ashwini Vaishnaw)**

Speaking on the occasion, Uttar Pradesh Chief Minister Yogi

Adityanath said that the partnership between India and Japan is based on shared growth, technology and prosperity. He highlighted that Uttar Pradesh has now emerged as one of India's top three economies and has become a growth engine of the country's development. Mr Adityanath said that over the past nine years, the state government has succeeded in nearly tripling the state budget as well as the per capita income, with a focus on security, stability and speed. The Chief Minister said, more than 96 lakh MSME units, over 35 thousand large industries and more than 22 thousand start-ups are currently contributing to and driving the growth of Uttar Pradesh's economy.

(**Byte - Yogi Adityanath)**

Union Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan has said that under the leadership of Prime Minister Narendra Modi, the government is continuously working towards prosperity and development of India, with a special focus on farmers. He said, the government's objective is to increase agricultural production and make India the food basket of the world. Mr Chouhan emphasised that farm mechanisation will play a crucial role in reducing the cost of agricultural production. He highlighted that the government is making special efforts to ensure that research and technological innovations reach directly to farmers. The Minister highlighted that Uttar Pradesh has immense potential and has emerged as a hub for global investment. Mr Chouhan said that the relationship between India and Japan is not merely between two countries, but represents a confluence of two civilisations.

(**Byte - Shivraj Singh Chouhan)**

**<><>DIPENDRA/1053**

**SHUKLA:: AARTI** **MP-I**

**19.08.2026**

**KOLKATA FIRE**

In West Bengal, nine people have been killed and six others injured in a fire at a hotel on Free School Street in New Market area in Kolkata early this morning. Police sources informed that the fire broke out at around 2 a.m. and thick smoke began billowing from the third floor of the five-storey building, located right next to the fire brigade headquarters. Preliminary invetigation revealed the hotel reportedly had no fire safety or

firefighting system. Questions are being raised over how a hotel was allowed to operate in a five-storey building in the heart of central Kolkata, apparently evading police surveillance.

**SANDIPON DASGUPTA, KOLKATA, MAIL, 0741**

**SHAILESH::MADHVI DP-I 19.08.2026**

**UTTARAKHAND-VP**

Vice President C. P. Radhakrishnan will begin a two-day visit to Uttarakhand today. He will address trainee officers of the 2025-27 batch of the Indian Forest Service at the Indira Gandhi National Forest Academy in Dehradun.

The Vice President will be the chief guest at the closing ceremony of the second phase of the Professional Course for 2024-batch IAS officers at the Lal Bahadur Shastri National Academy of Administration in Mussoorie tomorrow. The police and administration are fully alert and reviewed the security arrangements. The personnel were instructed to perform their duties with utmost vigilance and remain prepared to deal with any situation. The district administration has also issued necessary directions to the concerned departments regarding traffic, security, protocol and other arrangements.

**Sakshi Singh/ Dehradun/ MAIL/ 1146 HRS**

**SHAILESH DP-I 19.08.2026**

**PM/VP- KOLKATA INCIDENT**

Vice President C P Radhakrishnan and Prime Minister Narendra Modi have expressed grief over the loss of lives due to a fire mishap in Kolkata today. In a social media post, Mr Radhakrishnan expressed the condolences to the bereaved families in this hour of grief. He also wished for the speedy recovery of those injured.

In a social media post, the Prime Minister said that the local administration is assisting those who are affected. He extended his condolences to those who have lost their loved ones in this tragedy and prayed for the recovery of the injured at the earliest.

**<><>ARZOO/SAKLEN/1150 HRS**

**SHAILESH DP-I 19.08.2026**

**REV. BWF BADMINTON WC - DAY THREE**

In the BWF Badminton World Championships, India's Dhruv Kapila and Tanisha Crasto have advanced to the pre-quarterfinals of the mixed doubles event, at the Indira Gandhi Indoor Stadium in New Delhi. They outsmarted Macau's Leong Iok Chong and Ng Weng Chi in straight games, 21-11, 21-11. The 15th seeded Dhruv and Tanisha will face the 6th seeded Chinese pair of Chen Fang Hui and Guo Xin Wa.Earlier Dhruv and Tanisha received a bye in the opening round.

**<><><> VISHNU/BHANU/1156 HRS**

**ANKIT DP-I 19.08.2026**

**SITHARAMAN-ISMR**

Union Finance Minister Nirmala Sitharaman has today embarked on an official visit to Singapore with a ministerial delegation to participate in the 4th India-Singapore Ministerial Roundtable (ISMR). The delegation comprised External Affairs Minister Dr S Jaishankar, Union Commerce and Industry Minister Piyush Goyal and Union Minister of State for Electronics and IT Jitin Prasada.

Established in 2022, the ISMR is a key high-level economic mechanism between India and Singapore. It provides a platform to review progress and explore new areas of collaboration across six pillars including advanced manufacturing, connectivity, digitalisation, healthcare and medicine, skill development, and sustainability. The Finance Ministry said the 4th ISMR will build on the progress made under these pillars and explore new opportunities to further strengthen the India-Singapore economic partnership.

**SAKLEN/0947 HRS**

**SHUKLA MP-I 19-08-2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast very heavy rainfall conditions over East and West Uttar Pradesh, East Madhya Pradesh, and Uttarakhand today. The weather agency predicted moderate to heavy rainfall over parts of North-east India, Delhi, Haryana, Chandigarh, Bihar, Chhattisgarh, Coastal Karnataka, Himachal Pradesh, Jharkhand, Kerala, Mahe, Sub-Himalayan West Bengal, and Sikkim during the day. Thunderstorms and lightning conditions are predicted over North Interior Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal today. Similar weather conditions are also expected over Andhra Pradesh, Bihar, Coastal Karnataka, East Rajasthan, Jammu-Kashmir, Madhya Pradesh, South Interior Karnataka, Telangana, West Bengal and Sikkim during the same period.

**SAKLEN/0705**

**FINANCE - RRBs**

Ministry of Finance has said that Regional Rural Banks (RRBs) have recorded strong growth in credit delivery during the financial year 2025-26. The Ministry said, the performance of RRBs under the Reserve Bank of India's Priority Sector Lending framework remained strong during the year. However, the gross loans outstanding of RRBs increased by 10.3 percent from nearly 5 lakh 24 thousand crore rupees in financial year 2024- 25 to over 5 lakh 78 thousand crore rupees in 2025-26. The Ministry said that agriculture and allied activities remained the largest component of the RRB credit portfolio, with outstanding credit of 3.78 lakh crore rupees constituting 77 percent of the total Priority Sector Lending. Credit to the MSME sector stood at around 67 thousand crore rupees, reaffirming the pivotal role of RRBs in supporting rural entrepreneurship and employment generation. The Ministry said, the financial performance of RRBs during the year 2025-26 highlights sustained expansion in rural credit, strong alignment with national development priorities and continued support to farmers, micro-enterprises and other underserved segments.

**AMIT SHAH - TN VISIT**

Union Home Minister Amit Shah will arrive in Chennai this evening on a two-day visit to Tamil Nadu. He will attend the South India Chief

Ministers Conference at Kovalam near Chennai tomorrow. Chief Ministers of Tamil Nadu, Kerala, Andhra Pradesh, Telengana and Puducherry will attend the conference.

**GOVT- PNG SCHEME**

The Government has approved the an Incentive Scheme for Promotion of Domestic PNG Connections, aimed at bringing clean, safe and affordable piped cooking gas to households across the country. The scheme will be effective from 1st of next month. The Ministry of Petroleum and Natural Gas said that the scheme is designed to fast-track the expansion of active PNG connections ensuring that more families can start using piped natural gas in their kitchens at the earliest. Currently, there are 1.74 crore Domestic PNG connections across the country. The Ministry added the new Scheme directly incentivises the City Gas Distribution (CGD) companies to actively convert unbilled connections into working gas connections, and expand the PNG network to new areas. It said that Piped Natural Gas offers households a safer, cleaner and more convenient alternative to LPG cylinders and traditional cooking fuels

The Scheme will be implemented over two Tranches spanning six months. The additional gas allocation will substitute the costlier Liquefied Natural Gas that CGD entities currently procure for their Compressed Natural Gas (Transport) segment which will lower their overall gas-sourcing costs. Under the Scheme, eligible CGD entities will be allocated an additional 200 Standard Cubic Meter of domestically-produced, lower-priced gas for every incremental billed Domestic PNG connection achieved during the performance period.